27. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07 సంచిక : 291 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper






వెలుతురు

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవ తో సీసీ రోడ్డు ప్రారంభం.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)మార్చి 26:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ విలేజ్, ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సదురు అధికారులతో మాట్లాడి +నవీజ మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని సీసీ రోడ్లను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ నిర్మాత కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, క్యాంటీన్ నాగరాజు వెంకట్ రెడ్డి, గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, ప్లంబర్ శీను, మోహన్, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు, రాయుడు, కుంచాల, పాల బిందెల శ్రీనివాస్, శేఖర్ గుప్తా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో హిందూ సమ్మేళన సమితి ఏర్పాటు.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 26:**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (_RSS_) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జరుగుతున్న హిందూ సమ్మేళనాల్లో భాగంగా ప్రగతి నగర్ లో హిందూ మహా సమ్మేళనం జరపడానికి స్థానిక హిందువులు అయోధ్య రామ హిందూ సమ్మేళన సమితి పేరు మీద ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. సనాతన హైందవ ధర్మ రక్షణ, హిందువుల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, హిందూ బంధువుల ఐక్యత కోసం పార్టీలు, కులాలకతీతంగా జరుగుతున్న ఈ హిందూ మహా సమ్మేళనంలో హిందూ బంధువులందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వెల్లడించారు. ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగే ఈ సమావేశ స్థలం, సమయం తదితర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రగతి నగర్ లో జరిగిన ఒక సమావేశంలో వారు పేర్కొన్నారు. అయోధ్య రామ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులుగా పొన్నాల శ్రీధర్ రెడ్డి,కార్యదర్శిగా గరికపాటి సాంబశివ రావు,కోశాధికారిగా నిడసనమెట్ల లక్ష్మీ రామా రావు,కార్య నిర్వహణాధికారిగా డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, ముఖ్య సలహాదారుగా ప్రొఫెసర్ చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా మాదివాడ మోక్షశ్రీ, బేతి రాజా రెడ్డి, రచ్చ చక్రధర్, సురేంద్ర కుమార్ యాదవ్, సహ కార్యదర్శిగా కె వి గోపాల కృష్ణంరాజు, సహ కోశాధికారిగా బండి చంద్రశేఖర్, సాంస్కృతిక విభాగ సంయోజక్ గా యన్నపు లక్ష్మీకాంత్, సహ సంయోజక్ గా గంపా ప్రభాకర్ తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో సత్య కాటేపల్లి, శిష్టా రామకిశోర్, అమరనాథ్, గంగాధర రావు, మువ్వల శ్రీనివాస రావు, అరుణ, అమర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దావోస్ నుంచి నిధులు తెచ్చినా దోమల మందు కొట్టేందుకు పైసలు లేవా...? - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)మార్చి 26:**
తెలంగాణ అసెంబ్లీ 2026–27 బడ్జెట్లో భాగంగా ఇవాళ ఎనిమిదవ రోజు జరిగిన చర్చలో భాగంగా జిహెచ్ఎంసిలో అస్తవ్యస్తమైన పారిశుద్ధ్య నిర్వహణ, తీసుకుంటున్న చర్యలపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నగరంలో దోమల బెడద ఎక్కువైంది.ముఖ్యమంత్రి దావోస్ పోయి నిధులు తెస్తున్నారో లేదో కానీ దోమల మందు కొట్టేందుకు పైసలు లేవు అని అడుగుతున్నారు.5000 శానిటేషన్ ఆటోలకు ప్రతి నెల బిల్లులు మాత్రం తెలుస్తున్నాము గాని వారు చెత్తను ఎత్తి తరలిస్తున్నారో, లేదో తెలియదు అని ముఖ్యమంత్రి అనడం పారిశుధ్య నిర్వహణపై వారికున్న శ్రద్ధను తెలియజేస్తా ఉంది. ఇకనైనా శానిటేషన్ పనితీరుపై పర్యవేక్షణ చేయాలి.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 26:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా,ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు జవీ=ఖీ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.


దూలపల్లి వాసులు మేఘన దప్పు రూ .30,000/–,
జీడిమెట్ల వాసులు వీరమళ్ళ శ్రీ రాములు రూ. 60,000/–,
కుత్బుల్లాపూర్ వాసులు సావిత్రి మానెనూర్ రూ. 41,000/–,
బహదూర్ పల్లి వాసులు ఆర్. సతీష్ రూ. 55,000/–,
దూలపల్లి వాసులు తుడుము రాజ్ కుమార్ రూ.17,500/–.

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 36 లక్షలు,96 మందికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 26**
గురువారం నాడు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అర్హులైన బాధితులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి



వచ్చిన లబ్ధిదారులకు 36 లక్షలు 96 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ముందు ముందు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు బాధితుల ఇంటికి వెళ్లి సి ఎం ఆర్ ఎఫ్,చెక్కులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామ అభివృద్ధికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సిసి రోడ్ల కోసం 90 లక్షల నిధులు మంజూరు

**- ఎమ్మెల్యే సహకారంతో ఆరుట్ల గ్రామాన్ని అన్నిరకాల మౌలిక వసతులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం**
**- కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్**



**మంచాల వెలుతురు మార్చి 26:**
మంచాల మండలం ఆరుట్లగ్రామ అభివృద్ధికి కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో హెచ్ఎండిఎ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం కోసం 90లక్షలరూపాయలు మం జూరు అయ్యాయి కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముదిరాజ్ ఆ ధ్వర్యంలో సిసి రోడ్ల కోసం మంజూరైన నిధులతో ఎక్కడెక్కడ సిసి రోడ్లు వేయాలో ఇందిరమ్మ క మిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్లను పరిశీలించారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈదమ్మగుడి నుండి కాట మయ్యగుడి వరకు మూడుడబ్బాల చౌరస్తానుండి గౌడ సంఘం స్మశాన వాటిక వరకు ఆమంచ కృష్ణ ఇంటి ముందు నుండి తలారి యాదయ్య ఇంటి ముందు వరకు సిసి రోడ్ల నిర్మాణం జరుగు తుందిత్వరలో ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సి సి.రోడ్ల శంకుస్థాపన చేస్తారు అన్నా రు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వంలో ప్రతిగ్రామం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయా లని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తున్నాడు అని అన్నారు ఇబ్రహీం పట్నంనియోజకవర్గంలో ప్రతి గ్రామం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో ఇబ్రహీంపట్నం ప్రియతమ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డినియోజకవర్గాన్ని.అభివృద్ధి పథం లోదూసుకెళ్తున్నాడు అన్నారు ఎమ్మెల్యే సహకారంతో ఆరుట్ల గ్రామాన్ని అన్నిరకాల మౌలిక వసతులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం ప్రజాపాలన ఏమిటో చూపిస్తాంఅని అన్నారు ఆరుట్ల గ్రామానికి 90 లక్షల నిధులు మంజూరు చేసిన ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కె ట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అనంగళ్ల జగన్నాథం మహ మ్మద్ ఇమ్రాన్ ఖాన్ మాజీసర్పంచ్ ఆనంగళ్ళ యాదయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ బుట్టికృష్ణ ముదిరాజ్ గుడ్డిమల్ల చంద్ర య్య ముదిరాజ్ వెదిరె రమణారెడ్డిజిలమోని శ్రీనివాస్ ముదిరాజ్ అంతటి రాజుగౌడ్ దాసరమో ని రమేష్ ముదిరాజ్ మారసురేష్ మహమ్మద్ గాలాబ్ పొలగోని అనిల్ రాజ్ ముదిరాజ్ నూకం మల్లేష్ ముదిరాజ్ ఆర్లశ్రీకాంత్ దాసరమోనిఅశోక్ ముదిరాజ్ దాసరమోని భాస్కర్ ముదిరాజ్ నూకంశేఖర్ ముదిరాజ్ నీళ్ల అంజయ్య బుస్సునరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు,పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 26**
గురువారం రోజున కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి, గ్రామ సంఘ భవనానికి భూమి పూజ. అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించి , నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహ ప్రవేశానికి పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లను వచ్చేనెల 6వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల మల్లవ్వ శివ, పెద్దోళ్ల చంద్రకళ, పెద్దవ్వ, కవితలు నిర్మించుకుంటున్న ఇళ్లను నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారిని ఎత్తుకొని ప్రేమగా ఆప్యాయంగా పలకరించారు. అంగన్వాడి కేంద్రంలోని మెనూ ను పరిశీలించడం తో పాటు స్టోర్‌రూమ్ ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే గుడ్ల బరువు, నాణ్యతను కూడా తనిఖీ చేసి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరాన్ని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ,విజయలక్ష్మి, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ లార్జెస్ట్ పార్టీ బిజెపి తిరుగులేని శక్తిగా బిజెపి

**- గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా బిజెపి విస్తరించింది.**
**- కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేశాం, గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం.**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్ వెలుతురు మార్చి 26:**
నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా , వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా , తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె , పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి, డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు , అగ్రరాజ్యాలు యుద్ధాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం , ప్రజల సంక్షేమం , అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని , ఆయా పార్టీ లు ,మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్థం తో నే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని , కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే , గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్: వై. సునీల్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి, అధికార ప్రతినిధి: ఊగేల సుధాకర్ పటేల్, నాయకులుగుజ్జ శ్రీనివాస్, డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి, ఆంజనేయులు, గంగసాని మునీన్దర్, దాసరి రాజి రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్ విజయవంతానికి ప్రత్యేక సమావేశం

***మార్చ్ 28న జరిగే లోక్ ఆదాలత్‌కు ముందు న్యాయమూర్తులు, న్యాయవాదులు, బ్యాంకులు పోలీసులతో సమన్వయ సమావేశం...***



**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో మార్చ్ 28న జరగనున్న జాతీయ లోక్ ఆదాలత్‌ను పురస్కరించుకుని స్థానిక కోర్టు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, రాజీ మార్గం ద్వారా పరిష్కరించదగ్గ కేసులను వీలైనంత ఎక్కువగా లోక్ ఆదాలత్‌లో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యాయవాదులు, బ్యాంకులు, చిట్ ఫండ్, ఫైనాన్స్ సంస్థలు మరియు పోలీసు అధికారులు కక్షిదారులకు లోక్ ఆదాలత్‌పై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లోక్ ఆదాలత్‌కు సంబంధించిన సమాచారం కోసం న్యాయవాదులు, పోలీసు అధికారులు, సంబంధిత బ్యాంకు, చిట్ ఫండ్, ఫైనాన్స్ అధికారులు లేదా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, ఏజిపి దత్తాత్రేయ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరవింద్ కిరణ్ కుమార్, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు, పోలీసు అధికారులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన అయ్యూబ్ సస్పెన్షన్

**- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ నియమాలను ఉల్లంఘించాడని ఆరోపణ...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన మొహమ్మద్ అయ్యూబ్‌ను మజ్లిస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు జహీరాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ తెలిపారు. మజ్లిస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ, కార్వాన్ శాసనసభ్యులు, సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి కౌసర్ మొహియుద్దీన్ మరియు పార్టీ కోఆర్డినేషన్ కమిటీ ఇన్‌ఛార్జి సమద్ బిన్ అబ్దాత్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.దమున్సిపల్ ఎన్నికలలో 34వ వార్డు నుంచి మొహమ్మద్ అయ్యూబ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేశారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ కారణంగానే పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మొహియుద్దీన్ గౌరీ, సంయుక్త కార్యదర్శి ఆమెర్ బిన్ అబ్దల్లా తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భగత్ నగర్ హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ నియామకం...

**కరీంనగర్ వెలుతురు మార్చి 26:**
సంఘ శతాబ్ది ఉత్సవాల లో భాగంగా గురువారం రోజున భగత్ నగర్ హిందూ సమ్మేళన సమితి కమిటీ నియామకం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా అశోక్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా ఓంప్రకాశ్ , కోశాధికారిగా రమేశ్ తో పూర్తిస్థాయి కమిటీ ని ఏర్పాటు చేసి ,భగత్ సింగ్ హిందూ సమ్మేళన సమితిగా నామకరణం చేశారు.. హిందూ సమ్మేళనాన్ని ఏప్రిల్ 18 న శనివారం రోజున సాయంత్రము 6 గంటలకి భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించడానికి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం చేసింది. ఈ కార్యక్రమంలో భానుచందర్ విభాగ్ ప్రచారక్, నాంపల్లి శ్రీనివాస్,గజేందర్ రెడ్డి, రాజయ్య, రాజిరెడ్డి, రమేశ్, వేంకటేశ్వర్ రావు, మోహన్, శంకర్, విఘ్నేశ్వర్, దామోదర్,సత్తయ్య, వసంత మరియు ఎన్జీవోస్ కాలని,శాంతినగర్,వాసుదేవ కాలని, వేంకటేశ్వర కాలని, విఘ్నేశ్వర్ కాలని పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## 4 డివిజన్ దుర్షేడ్ లో తప్పుడు సర్వే నంబర్లతో.. ఫేక్ రిజిస్ట్రేషన్లు...?

**కరీంనగర్ వెలుతురు మార్చి 26:**
కరీంనగర్ నగరపాలక సంస్థ నాలుగో డివిజన్ పరిధిలోని దుర్షేడ్ తప్పుడు సర్వే నెంబర్లతో.. తప్పుడు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుర్షేడ్ నేడు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలోని భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయి. ఇదే అదనుగా భావించిన కొంతమంది భూ మాఫియాదారులు ఇక్కడి రాజీవ్ రహదారికి దగ్గరలోని సర్వే నంబర్లను తప్పుగా చూపించి, ఇతర ప్రాంత సర్వేనెంబర్ కు చెందిన భూమిని తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. తప్పుడురిజిస్ట్రేషన్ పత్రాలతో అక్రమంగా ఇంటి నెంబర్లు పొంది, దర్జాగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు వాస్తవాలను గ్రహించి తప్పుడు రిజిస్ట్రేషన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**- కోమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 26:**



మండల ప్రజలకు కోమ్మయిగూడెం గ్రామ ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకు అధికారులకు నాయకులకు ప్రజా ప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు ప్రజా సంఘాల నాయకులకు మహిళలకు యువజన సంఘాల నాయకులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## పీహెచ్‌సీకి పరికరాల విరాళం




**మునుగోడు, మార్చి 26 ( వెలుతురు):**
మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో, ఎస్‌బీఐ తెలంగాణ సిఎస్ఆర్ నిధులతో మునుగోడు పీహెచ్‌సీకి పలు వైద్య పరికరాలను గురువారం అందజేశారు. లేబర్ రూమ్ టేబుల్, వీల్ చెయర్, బేబీ వార్మర్, నెబ్యులైజర్ తదితర సామగ్రి అందించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఏకే మాధురి,బ్రాంచ్ మేనేజర్ మహేష్, చైర్మన్ లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

27. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07 సంచిక : 291 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం



## ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు 5 లో..



## సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:**
రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి 2 లో..

## ఏప్రిల్ 2 నుంచి 5 మండలాల్లో
# ఇంటిగ్రేటెడ్ భూభారతి

- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**
తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,



హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. 5 లో..



## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

**న్యూఢిల్లీ,మార్చి26 వెలుతురు:**
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం 5 లో..

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

- ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి
- సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి
- ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి
- ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...
- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం.



**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:**
రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0–10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టిక తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు 5 లో..

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

- మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
- నేడు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**భద్రాచలం,మార్చి26 వెలుతురు:**
శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో 5 లో..



## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

- మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

5 లో..



## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి



- మృతులు కుటుంబాలకు సంతాపం..
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:**
మార్కాపురం జిల్లా రాయవరం 5 లో..

## లోక్‌భవన్‌లో మహాస్టమి వేడుకలు

- శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
- పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు




**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:**
శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి 5 లో..

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

**అమరావతి,మార్చి26 వెలుతురు :**
రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో 5 లో..



## మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం,
- 14 మంది ప్రయాణికుల మృతి,
- పలువురికి తీవ్ర గాయాలు

**మార్కాపురం,మార్చి26 వెలుతురు:**
మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు 5 లో..



# సంపాదకీయం.. ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !



అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్దాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హెళర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

### - సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి



**టెహ్రాన్,మార్చి26( వెలుతురు):**

భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్దాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

## పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

### - ఆందోళనలో రైతులు

**చిత్తూరు,మార్చి26( వెలుతురు):**

చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

### - వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు



**చిత్తూరు,మార్చి26( వెలుతురు):**

శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇ-బిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎస్‌ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రె÷-డడెమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనపై పలు ఎర్రచందనం అక్రమ కేసులు నమోదయ్యాయి.

## బీసీ సబ్ ప్లాన్ ఎక్కడ? కాంగ్రెస్ ప్రభుత్వ వాగ్దానాల గమ్యం ఏమిటి?



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*తెలంగాణ రాజకీయాల్లో బీసీలు ఎప్పటినుంచో ఒక కీలక సామాజిక శక్తి. సంఖ్యాబలం, వృత్తిపరమైన వైవిధ్యం, గ్రామీణ-పట్టణ స్థాయిలో విస్తరించి ఉన్న ప్రభావం, ఇవన్నీ కలిసి బీసీలను ఓటు బ్యాంక్‌గా ప్రతి రాజకీయ పార్టీకి అత్యంత ప్రాధాన్యమైన వర్గంగా నిలబెట్టాయి. కానీ ఈ ప్రాధాన్యం ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలలో మాత్రమే కనిపిస్తోందా? లేక పాలనలోనూ నిజంగా ప్రతిబింబిస్తోందా? అన్న ప్రశ్నకు గత రెండున్నర సంవత్సరాల తెలంగాణ రాజకీయ పరిణామాలు ఒక కఠినమైన సమాధానం చెబుతున్నాయి.*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ముఖ్యంగా కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక సబ్ ప్లాన్, ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయింపులు, ఇవి అన్నీ బీసీ సమాజంలో ఒక కొత్త ఆశను నింపాయి. దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ పాలనలో నిరాశకు గురైన బీసీ వర్గాలు ఈ హామీలను ఒక మార్పు సంకేతంగా భావించాయి. "ఈసారి నిజంగా బీసీల పాలన వస్తుందా?" అన్న ఆశతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపాయి.

కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా మారింది? ఇదే ప్రశ్న ఇప్పుడు తెలంగాణలో బీసీ, ఎంబీసీ వర్గాల మధ్య తీవ్ర చర్చకు దారి తీస్తోంది. బడ్జెట్ పుస్తకాల్లో భారీ కేటాయింపులు కనిపిస్తున్నా, నేలమీద అమలు మాత్రం కనిపించడం లేదని బీసీ సంఘాలు, ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదు, సామాజిక వాస్తవం.

ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో బీసీల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తోంది. పత్రికల్లో, అసెంబ్లీలో ఈ సంఖ్యలు ఘనంగా వినిపిస్తున్నాయి. కానీ ఈ కేటాయింపులు నిజంగా ఖర్చవుతున్నాయా? ఖర్చైతే ఎక్కడ ఖర్చవుతున్నాయి? ఎవరికీ లబ్ధి చేకూరుతోంది? అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం మాత్రం లేదు. అధికారిక గణాంకాలు చూస్తే, కేటాయింపులలో గణనీయమైన భాగం ఖర్చుకాకుండా మిగిలిపోతున్నట్లు కనిపిస్తోంది. ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదు, బీసీ సమాజంపై ఒక విధమైన నిర్లక్ష్యానికి నిదర్శనం.

బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు కూడా కాగితాలపైనే మిగిలిపోతున్నాయి. వృత్తిదారులకు ఆర్థిక సహాయం, చిన్న వ్యాపారాలకు రుణాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,ఇవి అన్నీ అమలు దశలో నెమ్మదిగా, లేదా పూర్తిగా నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాలు ఇప్పటికీ పాత సమస్యలతోనే పోరాడుతున్నాయి. వృత్తులు నష్టాల్లో ఉన్నాయి, యువత నిరుద్యోగంతో అలమటిస్తోంది, విద్యా అవకాశాలు పరిమితంగా ఉన్నాయి.

ఇదంతా చూస్తే ఒక విషయం స్పష్టమవుతోంది, బీసీలు రాజకీయంగా అవసరమైనప్పుడు మాత్రమే గుర్తు వస్తున్నారు. ఎన్నికల సమయంలో వారి ఓట్లు కీలకం. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలు అంతగా ప్రాధాన్యం పొందడం లేదు. ఇది కొత్త విషయం కాదు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వాల కాలంలో సుమారు 35 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, గొర్రెల పథకం, బర్రెల పథకం, చేపల పెంపకం, అనేక రకాలుగా బీసీ ఎంబీసీలకు ఆర్థికంగా ఎదగడానికి ఆనాటి ప్రభుత్వం పూనుకుంది, కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఈసారి బీసీ ఆశలు మరింత పెంచాయి. ఆ ఆశలు నెరవేరకపోవడం వల్లే ఇప్పుడు అసంతృప్తి మరింత ఎక్కువగా ఉంది.

ఇంకా ఒక ముఖ్యమైన అంశం ,బీసీ నాయకత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా, కీలక నిర్ణయాల్లో బీసీ నాయకుల పాత్ర ఎంత ఉందో అనేది ప్రశ్నార్థకమే. మంత్రివర్గంలో, కీలక కమిటీలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉందా? లేక కేవలం సంఖ్యలతోనే సరిపెడుతున్నారా? అన్నది పరిశీలించాల్సిన అంశం.

బీసీ సబ్ ప్లాన్ అనే ఆలోచన కూడా చాలా కాలంగా చర్చలో ఉంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ల మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వాటిని కచ్చితంగా ఖర్చు చేయాలనే డిమాండ్ ఉంది. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ముందడుగు వేస్తామని చెప్పింది. కానీ ఇప్పటివరకు ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. ఇది బీసీ వర్గాల్లో అసంతృప్తికి మరో కారణం.

ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు, సామాజిక న్యాయం అంశం కూడా. బీసీలు అనేక వృత్తుల ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారు. కానీ వారి జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడాల్సి ఉంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఈ మూడు రంగాల్లో బీసీల పరిస్థితి ఇంకా సవాళ్లతో నిండి ఉంది. ప్రభుత్వం ఈ రంగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టకపోతే, కేవలం బడ్జెట్ కేటాయింపులతో సమస్యలు పరిష్కారం కావు. రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజల విశ్వాసం కోల్పోవడం అనేది చిన్న విషయం కాదు. ఒకసారి ప్రజలు నమ్మకం కోల్పోతే, తిరిగి పొందడం చాలా కష్టం. బీసీ, ఎంబీసీ వర్గాలు ఇప్పుడు అదే దశలో ఉన్నాయి. "మళ్లీ మోసపోయామా?" అన్న భావన వారిలో పెరుగుతోంది. ఇది భవిష్యత్తులో రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఒక కీలక ప్రశ్న, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనా? లేక అమలు వ్యవస్థలో ఉన్న లోపాలా? అనేది కూడా పరిశీలించాలి. ఎందుకంటే చాలా సందర్భాల్లో నిధులు కేటాయించినప్పటికీ, అవి సరైన విధంగా వినియోగం కావడం లేదు. స్థానిక స్థాయిలో అవినీతి, అధికారుల నిర్లక్ష్యం, సరైన ప్రణాళిక లేకపోవడం, ఇవన్నీ కలిసి అభివృద్ధిని అడ్డుకుంటున్నాయి. కాబట్టి పరిష్కారం కూడా సమగ్రంగా ఉండాలి.

ముందుగా ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను పునఃసమీక్షించాలి. ఏ హామీలు అమలయ్యాయి? ఏవి మిగిలిపోయాయి? ఎందుకు అమలుకాలేదు? అన్నదాని పై ఒక పారదర్శక నివేదిక ఇవ్వాలి. బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై స్పష్టమైన డేటా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఇది విశ్వాసాన్ని తిరిగి పొందడానికి మొదటి అడుగు.

అలాగే బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయాలి. కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్లించకుండా కచ్చితంగా బీసీల అభివృద్ధికి వినియోగం కావాలి. దీనికి ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ అవసరం. ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు కలిసి ఈ ప్రక్రియను పర్యవేక్షించాలి.

వృత్తిదారులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలి. సంప్రదాయ వృత్తులు ఆధునీకరణకు నిధులు, శిక్షణ అందించాలి. యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, స్టార్టప్ ప్రోత్సాహకాలు ఇవ్వాలి. విద్యా రంగంలో స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు మెరుగుపరచాలి. ఆరోగ్య సేవలు గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయాలి.

ఇంకా ముఖ్యంగా, బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. కేవలం ఎన్నికల సమయంలోనే కాదు, పాలనలో కూడా వారికి కీలక బాధ్యతలు ఇవ్వాలి. నిర్ణయాల్లో వారి భాగస్వామ్యం పెంచాలి. అప్పుడు మాత్రమే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఇచ్చిన హామీలలో ఒకటిసమాన అభివృద్ధి. ప్రతి వర్గానికి న్యాయం. కానీ ఈ లక్ష్యం ఇంకా పూర్తిగా సాధించబడలేదు. బీసీల విషయంలో అయితే ఇది మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకోవడం సులభం. కానీ నిజంగా అభివృద్ధి చేయడం కోసం దీర్ఘకాలిక దృష్టి, నిజాయితీ అవసరం.

ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయాన్ని గంభీరంగా తీసుకోవాలి. రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. ఇంకా సమయం ఉంది. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. కేవలం ప్రకటనలు కాదు, అమలు ముఖ్యం. బడ్జెట్‌లో కనిపించే సంఖ్యలు కాదు,ప్రజల జీవితాల్లో కనిపించే మార్పు ముఖ్యం. లేకపోతే "బీసీలు ఓటు బ్యాంక్ మాత్రమే, అభివృద్ధిలో మాత్రం వెనుకబాటు" అనే విమర్శ మరింత బలపడుతుంది. ఇది కేవలం ఒక వర్గానికి నష్టం కాదు,సమాజానికే నష్టం. ఎందుకంటే సమాజంలో ఒక పెద్ద వర్గం వెనుకబడితే, మొత్తం అభివృద్ధి దెబ్బతింటుంది.

కాబట్టి ఇది ఒక హెచ్చరికగా తీసుకోవాలి. బీసీల ఆవేదనను అర్థం చేసుకోవాలి. వారి ఆశలను గౌరవించాలి. హామీలను అమలు చేయాలి. అప్పుడు మాత్రమే తెలంగాణ నిజమైన అభివృద్ధి రాష్ట్రంగా నిలుస్తుంది. లేకపోతే బడ్జెట్ కాగితాలపై మెరుస్తున్న అంకెలు, నేలమీద కనిపించని అభివృద్ధి, ఇదే వాస్తవంగా మిగిలిపోతుంది.

## అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత

### - ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై స్పీకర్ వెల్లడి

**అమరావతి,మార్చి26( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. రాజధాని అమరావతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం వెలగపూడిలోని సచివాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మార్చి 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగనుందని చెప్పారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటి వరకు చట్టపరమైన స్పష్టత లేదని పేర్కొన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. విజయవాడ – అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పీకర్ స్పష్టం చేశారు. ?కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



అయితే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉందన్నారు. ఎప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ చేసే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ తెలిపారు. ఈ చట్టం పూర్తి అయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరుగుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరించారు.

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శానసమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు.

ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్& రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు.

ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు.

అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్మూజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.



## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి



పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు‘ అని సీఎం చంద్రబాబు అన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

: రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు,, ÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# సింగర్ గా బండి సంజయ్

- ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర మంత్రి
- సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న ప్రోమోలు
- నేడు ఆ గీతాలను విడుదల చేయనున్న నేతలు



**కరీంనగర్ వెలుతురు మార్చి 26:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గాయకుడి అవతారమెత్తారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(=ూూ) స్థాపించి శత వసంతాలు పూర్తయిన నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో పనిచేశారు. జాతీయవాదం, హిందుత్వ సిద్ధాంతాలను పూర్తిగా పుణికి పుచ్చుకున్న బండి సంజయ్... ఆర్ఎస్ఎస్ సిద్దాంతాలను సామాన్య ప్రజల్లోకి విస్త్రతంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఆ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ పాడిన ఆర్ఎస్ఎస్ గీతాలకు సంబంధించిన ప్రోమో విడుదలైంది. సోషల్ మీడియాలో బండి సంజయ్ గీతాలాపన ప్రోమో హల్ చల్ చేస్తోంది. శ్రీరామ నవమి సందర్భంగా కరీంనగర్ లో బండి సంజయ్ పాడిన పాటలను అధికారికంగా విడుదల చేయనున్నారు.


## సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ



**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):** తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు దాన కిషోర్, వి. శేషాద్రి, బి. అజిత్ రెడ్డి, మాణిక్ రాజ్, దివ్య దేవరాజన్, వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ వినని గుండె చప్పుడు

భారతదేశంలో 14.9 కోట్లు 60+ వయసు వారి అంచనా జనాభా (2026 నాటికి), వృద్ధులలో తీవ్రమైన ఒంటరితనం, మానసిక వేదనను అనుభవిస్తున్న వారు 45%.ఒంటరితనం వల్ల అకాల మరణం సంభవించే ప్రమాద రేటు(3×) గడియారం టిక్-టిక్ మంటోంది. గోడ మీద ఫోటోలు పలకరిస్తున్నాయి. కానీ, ఆ ఇంట్లో ప్రాణం ఉన్న మనిషి గొంతు వినిపించి రోజులు గడుస్తున్నాయి. కిటికీలోంచి కనిపిస్తున్న ఆకాశం నీలంగానే ఉంది కానీ, అది ఆ వృద్ధుడి కళ్ళలో ప్రతిబింబించడం లేదు. పిల్లలు రెక్కలొచ్చి ఆకాశంలోకి ఎగిరిపోయారు,గూడు మాత్రం వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఇది ఈనాటి ఆధునిక భారతీయ సమాజపు చీకటి కోణం. హైదరాబాద్ శివారులోని ఒక నిశ్శబ్ద కాలనీ. అక్కడ ఒక పెద్ద ఇల్లు. ఒకప్పుడు ఆ ఇంట్లో పిల్లల కేరింతలు, మనవళ్ల అల్లరి, బంధువుల రాకపోకలతో సందడిగా ఉండేది. కానీ ఇప్పుడు డెబ్భై రెండేళ్ల రామారావు గారికి ఆ జ్ఞాపకాలే ఆఖరి తోడు. పక్కనే ఉన్న పాత రేడియోలో వచ్చే పాటలు, కిటికీ దగ్గర ఉన్న ఆ అరిగిపోయిన కుర్చీ ఆయన ప్రపంచం. రోజూ ఒక్కసారైనా ఫోన్ వస్తుందేమోనని ఆశగా ఎదురుచూసే ఆ చూపుల్లో ఎంతో ఆర్తి ఉంటుంది. నా కొడుకు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కూతురు పుణేలో పెద్ద పొజిషన్‌లో ఉంది. పండగలప్పుడు వస్తారు, రెండు రోజులు గడిపి, ఒక సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పెట్టేసి వెళ్లిపోతారు, అని ఆయన అంటున్నప్పుడు ఆయన గొంతులో వణుకు కనిపిస్తుంది. ఇది కేవలం రామారావు గారి ఒక్కరి కథ కాదు, కోట్లాది మంది భారతీయ తల్లిదండ్రుల నిస్సహాయ స్థితి. మన ప్రగతి పథంలో మనం ముందుకు వెళ్తున్నామా లేక మానవత్వాన్ని వెనక్కి వదిలేస్తున్నామా? అనే ప్రశ్న ఇక్కడ ఉదయిస్తోంది.కొన్ని దశాబ్దాల క్రితం వరకు మన సమాజానికి వెన్నెముక ఉమ్మడి కుటుంబం. తాతలు, నానమ్మలు ఇంటికి మార్గదర్శకులుగా ఉండేవారు. కథలు చెప్పే గొంతులు, బుజ్జగించే చేతులు ఎప్పుడూ అందుబాటులో ఉండేవి. కానీ, ప్రపంచీకరణ పుణ్యమా అని న్యూక్లియర్ ఫ్యామిలీ (వ్యక్తిగత కుటుంబం) సంస్కృతి రాజ్యమేలుతోంది. ఉద్యోగ వేటలో, కెరీర్ రేసులో పిల్లలు గూడు దాటి వెళుతుంటే, వెనుక మిగిలిపోయిన పెద్దలు ఒంటరితనమనే అగాధంలో పడిపోతున్నారు.నగరాల విస్తరణలో మనిషికి మనిషికి మధ్య దూరం పెరిగింది. ఒకే అపార్ట్‌మెంట్లో పక్కపక్క ఇళ్లలో ఉండేవారు కూడా ఒకరినొకరు పలకరించుకోని స్థితి. ఇలాంటి వాతావరణంలో వృద్ధులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోతున్నారు.ప్రఖ్యాత ఆరోగ్య పత్రిక 'లెన్సెట్' ప్రచురించిన అధ్యయనాలు విస్తుపోయే నిజాలను బయటపెట్టాయి. ఒంటరితనం అనేది శారీరక వ్యాధుల కంటే ప్రమాదకరమని, ఇది ధూమపానం కంటే ఎక్కువ హాని కలిగిస్తుందని తేలింది. దీర్ఘకాలికంగా ఒంటరిగా ఉండటం వల్ల గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం మరియు మేధో క్షీణత (Dementia) వంటి సమస్యలు చుట్టుముడతాయి. భారత్‌లో జరిగిన సర్వేల ప్రకారం, 60 ఏళ్లు దాటిన వారిలో




దాదాపు సగం మంది తాము సమాజానికి, కుటుంబానికి అక్కరలేని వారమ ని భావిస్తున్నారు. ఈ నిరుపయోగ భావన వారి ఆయుష్షును తగ్గించేస్తోంది. శరీరానికి ఆహారం ఎంత అవసరమో, మనసుకు మనుషుల తోడు అంతకంటే ఎక్కువ అవసరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వృద్ధాప్యంలో ఒంటరితనం పెరగడానికి అనేక సామాజిక, వ్యక్తిగత కారణాలు ఉన్నాయ.పిల్లలు వృత్తిరీత్యా విదేశాలకు లేదా ఇతర నగరాలకు వెళ్లడం వల్ల భౌతిక దూరం పెరగడం. ఆధునిక జీవనశైలిలో పెద్దల అనుభవం కంటే గూగుల్ సమాచారానికే విలువ పెరగడం. జీవిత భాగస్వామి మరణించిన తర్వాత వచ్చే శూన్యం వర్ణనాతీతం. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా ప్రపంచంలో వృద్ధులు ఇమడలేకపోవడం. నడవలేని స్థితి, వినికిడి లోపం వారిని ఒక గదికే పరిమితం చేస్తున్నాయి.నగరాల్లోనే కాదు, పల్లెల్లో కూడా ఈ పరిస్థితి దారుణంగా ఉంది. రాజమహేంద్రవరం సమీపంలోని ఒక చిన్న గ్రామంలో ఉండే సత్యవతమ్మ గారి కథ వింటే ఎవరికైనా కళ్ళు చెమర్చుతాయి. మూడేళ్ల క్రితం ఆమె భర్త చనిపోయారు. పొద్దున్నే లేచి ఎవరికోసం వండాలి? ఎవరితో మాట్లాడాలి? గోడలతో మాట్లాడుకోలేను కదా బాబూ! అని ఆమె అడుగుతున్నప్పుడు సమాధానం చెప్పడం కష్టమవుతుంది. కొడుకులు డబ్బులు పంపిస్తున్నారు, కానీ ఆమెకు కావాల్సింది డబ్బు కాదు, తనను తాకి ఓదార్చే ఒక ఆత్మీయ స్పర్శ. మనోవైద్యుల విశ్లేషణ ప్రకారం, వృద్ధాప్యంలో ఒంటరితనం శరీరంలో 'కార్టిసోల్' అనే ఒత్తిడి హార్మోన్‌ను పెంచుతుంది. ఇది రోగ నిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. అంటే, మనం వారిని ఒంటరిగా వదిలేయడం అంటే వారిని నెమ్మదిగా మృత్యువుకు దగ్గర చేయడమే.ప్రభుత్వం మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 వంటి చట్టాలను తీసుకువచ్చింది. తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత పిల్లలదేనని ఈ చట్టం చెబుతోంది. అయితే, చట్టంతో ప్రేమని పంచలేం కదా? కన్నవారిని భారంగా భావించే మనస్తత్వం ఉన్నంత కాలం ఏ చట్టమూ వారి గుండె కోతను ఆపలేదు. వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుతోంది అంటే అది మన సామాజిక పతనానికి సంకేతం. పరిస్థితి విషమిస్తున్నా, అక్కడక్కడా కొన్ని ఆశాకిరణాలు కనిపిస్తున్నాయి. నిపుణులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నారు, వృద్ధులు తమ వయసు వారితో కలిసి సమయం గడపడానికి సీనియర్ సిటిజన్ క్లబ్‌లను ప్రోత్సహించాలి. వారికి వీడియో కాల్స్ చేయడం, ఆన్‌లైన్ వార్తలు చదవడం వంటివి నేర్పించడం ద్వారా వారిని బిజీగా ఉంచవచ్చు.విశాఖపట్నంలోని మనసు మాటలు వంటి స్వచ్ఛంద సంస్థలు గొప్ప మార్పును తెస్తున్నాయి. అక్కడ కాలేజీ విద్యార్థులు ఆదివారం పూట వృద్ధులతో గడిపి, వారి కథలు వింటారు. ఇది వృద్ధులకు ఉత్సాహాన్ని, యువతకు జీవిత పాఠాలను అందిస్తుంది. పెన్షన్లు మాత్రమే కాకుండా, ప్రతి మండలంలో డే-కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు, వినోదాన్ని అందించాలి.వయసు మళ్ళడం అనేది నేరం కాదు, అది ప్రకృతి సహజ సిద్ధమైన ప్రక్రియ. ప్రతి ఒక్కరూ ఒకరోజు ఆ స్థితికి చేరుకోవాల్సిందే. నేడు మనం మన తల్లిదండ్రులను ఎలా చూస్తామో, రేపు మన పిల్లలు మనల్ని అలాగే చూస్తారు. వారికి కావాల్సింది ఖరీదైన మందులు, ఏసీ గదులు మాత్రమే కాదు ఒక చిన్న పలకరింపు, నేనున్నాను అనే భరోసా.నాగరికత అంటే కేవలం ఆకాశహర్మ్యాలు నిర్మించడం కాదు, మనల్ని నడిపించిన ఆ ముసలి చేతులకు మనం ఇచ్చే గౌరవం. ఈ వ్యాసం చదువుతున్న మీరు ఒక్క నిమిషం ఆలోచించండి. మీ పక్కింట్లోనో, మీ ఇంట్లోనో ఒంటరిగా కూర్చున్న ఆ పెద్ద ప్రాణాన్ని ఈరోజు పలకరించండి. ఆ ఒక్క గంట సంభాషణ వారి జీవితంలో కొత్త వెలుగును నింపుతుంది. మనం వారికి ఇచ్చే గొప్ప బహుమతి మన సమయం .పెద్దలను కంటికి రెప్పలా కాపాడుకుందాం.. ఎందుకంటే, వాళ్ళు మన గతం మాత్రమే కాదు, మన భవిష్యత్తుకు మార్గదర్శకులు కూడా. ఆ నిశ్శబ్ద గోడల మధ్య కరిగిపోతున్న జీవితాల్లో ప్రేమననే ప్రాణవాయువును నింపుదాం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# శాసనసభ్యులకు క్రీడా పోటీలు

- 28, 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ
- మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి




**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:** రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశంఅసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గద్దర్ భార్య విమల

### పరామర్శించిన భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,మార్చి26 వెలుతురు:** దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల నిమ్స్ లో గాల్ బ్లాడర్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం నిమ్స్ లో చేరిన విమల గారికి నేడు సర్జరీ జరగనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు కొద్దిసేపటి క్రితం నిమ్స్ లో డైరెక్టర్ బీరప్పను కలిసి విమల కు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. విమల వెంట కుమారుడు సూర్యం కుటుంబ సభ్యులు ఉన్నారు.



## సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**

స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కమ్యూనిస్టు నేత బొమ్మగాని ధర్మ బిక్షం 25వ వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.బొమ్మగాని ధర్మ బిక్షం గారు మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా ఎన్నికై అనునిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి పోరాడారని,సూర్యాపేట పట్టణంలో తొలి హాస్టల్ నిర్మించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి చైతన్యవంతులను చేసినాడని,గల్లీ నుంచి ఢిల్లీ దాకా బడుగు బలహీన వర్గాల గొంతుకై వినిపించారని ఎమ్మెల్యేగా ఎంపీగా ఆయన జీవితం బడుగు బలహీన వర్గాలకే అంకితం చేశారని అన్నారు.చేతి వృత్తిదారుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమించారని ఆయన జ్ఞాపకార్థం సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మ బిక్షం జిల్లా అని పేరు పెట్టాలని లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారూ.



## పసుపు బోర్డుకు కేంద్ర నిధులను కేటాయించెందుకు కృషి చెయ్యాలని కేంద్ర మంత్రికి తెలంగాణ రైతు ఐక్య వేదిక వినతి

**- తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**



**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 26:**

తెలంగాణ రాష్ట్రంలోని పసుపు బోర్డుకు కేంద్ర నిధులను కేటాయించేలా ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి నిధులను కేటాయించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు న్యూఢిల్లీ లోని సమాచార భవన్ లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ లో పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపులు జరుపకపోవడం విచారకరమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపుపై ఏ మాత్రం స్పష్టత లేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అధికంగా పన్ను చెల్లిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో పూర్తిగా మొండి చెయ్యి చూపిందన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం సందర్భంగా రూ.10 వేల కోట్ల ఎగుమతులకు అవకాశాలు కల్పిస్తామని స్వయంగా కేంద్రమంత్రి వెల్లడించినప్పటికీ, ఆ దిశగా చర్యలు శూన్యమని అన్నారు. తెలంగాణ పసుపు రైతుల భవిష్యత్తును, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి పసుపు బోర్డుకు కేంద్ర నిధులను కేటాయించేలా తగు కృషి చెయ్యాలని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు సమర్పించిన వినతిపత్రంలో తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఉప కమీషనర్ చాముండేశ్వరి**



**కూకట్ పల్లి మార్చి 26 వెలుతురు:**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో కలసి పర్యటించిన చాముండేశ్వరి నిత్యం ఇంట్లో పేరుకుపోతున్న చెత్తను, చెత్త తరలించే కార్మికుల రిక్షాల్లో మాత్రమే వేయాలని సూచించారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తూ పారిశుధ్య సమస్యకు కరణమవుతున్న వారిని గుర్తించి వారిపట్ల చార్యలు, అదే విధంగా భారీ జరిమానా విధిస్తామని ఉప కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు హన్మంత్ రావు , ఎస్ఆర్పి చైతన్య, రాములు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్, పేట్ బషీరాబాద్ స్థలాలే కేటాయించాలి

**- మోసం చేసిన కమిటీ పెద్దలపై విచారణ జరపి శిక్షించాలి**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జెఎన్‌జేహెచ్ఎస్ సభ్యుల విజ్ఞప్తి**

**హైదరాబాద్, వెలుతురు మార్చి 26:**

వెయ్యి మంది జర్నలిస్టుల కుటుంబాలను రోడ్డున పడేసే కమిటీ పెద్దల కుట్రలపై విచారణ జరిపించాలని. పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలనే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 16 ఏళ్ల నుంచి తాము పడుతున్న కష్టాలను మీడియా ముందు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరే మాకు దిక్కంటూ వేడుకున్నారు. సొసైటీ ఏర్పడిన నాటి నుంచి సభ్యులను కమిటీ పెద్దలు మభ్యపెడుతూ కుట్రలకు పాల్పడ్డారని.. ప్రభుత్వాలు ఇచ్చిన నిజాంపేట్, పేట్ బషీరాబాద్ స్థలాలను కుట్రపూరితంగా డెవలప్ చేయకుండా అక్రమాలకు పాల్పడ్డారని జెఎన్‌జే హెచ్ ఎస్ సభ్యులు ఆరోపించారు. నిజాంపేట్, పేట్ బషీరాబాద్ స్థలాల్లో అక్రమ కట్టడాల వెనకాల అప్పటి కమిటీ పెద్దలు ఉన్నారని, వారిపై విచారణ చేపడితే వారి మోసాలన్నీ బయటకు వస్తాయన్నారు. 2008లో జెఎన్‌జే సొసైటీ ఏర్పడిన తర్వాత ఒక్కక్కరి నుండి 2లక్షల చొప్పున దాదాపు 23 కోట్ల రూపాయలు వసూలు చేశారని, అందులో 12.33 కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వ ఖజానాకు జమ చేశారన్నారు. అప్పటి నుండి సభ్యుల



డబ్బులను దుబారా చేయడమే కాకుండా...ఎలాంటి జీబీలు, సమావేశాలు, ఎన్నికలు నిర్వహించకుండా ఏకపక్షంగా సొసైటీని నడిపించారని ఆరోపించారు. సభ్యులు అఫిడవిట్ ఇచ్చి స్థలాలు తీసుకోవచ్చని 2010లో హైకోర్టు చక్కని రూలింగ్ ఇచ్చినా... సభ్యులకు తెలియజేయకుండా దాచిపెట్టడమే గాక, కనీసం జీబీ లేకుండా సుప్రీంకోర్టుకు తీసుకెళ్లారని జర్నలిస్టు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో డెవలప్ చేసుకోవచ్చని, 2022లో నిర్మాణాలు చేపట్టవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఆ తీర్పును కాలదోషం పట్టించి సభ్యులను కమిటీ పెద్దలు నిండా మంచారని తెలిపారు. మరోవైపు నిజాంపేట్ , పేట్ బషీరాబాద్‌లో అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ లాభం పొందినట్లు సభ్యులు ఆరోపించారు.

ముఖ్యమంత్రి మీరే దిక్కు

**అపాయింట్ మెంట్ ఇస్తే కష్టాలు చెప్పుకుంటాం**

పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నపుడు రేవంత్ రెడ్డి దృష్టికి తమ సమస్యను తీసుకెళితే సావధానంగా విని, అధికారంలోకి వచ్చిన వెంటనే పేట్‌బషీరాబాద్ స్థలాన్ని అప్పగించినందుకు



సభ్యులు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఎంతో ఉదారంగా ఇచ్చిన స్థలాన్ని కూడా కమిటీ పెద్దలు కుట్రపూరితంగా హ్యాండోవర్ చేసుకోకుండా తమ పొట్ట కొట్టారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ పెద్దల తీరుతో ఇప్పటికే చాలా అన్యాయమై పోయిన తమను ముఖ్యమంత్రి ఆదుకోవాలని, ఏ స్థలాల కోసం 16 ఏళ్ల కిందట డబ్బులు కట్టామో వాటిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చూస్తున్న జర్నలిస్టులకు నగరానికి సుదూరంగా ఇవ్వడం సరికాదన్నారు. ఇక్కడ కూడా బడుగు జర్నలిస్టుల పొట్టకొట్టడానికి బడా జర్నలిస్టుల పేరిట అవే కుట్రలు జరుగుతున్నాయని, వారిని దూరంగా ఉంచాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే దాదాపు 90 మంది సభ్యులు చనిపోయారని, మరో 200 మందికి పైగా జర్నలిస్టులు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇస్తే... 16 ఏళ్ల నుంచి తమపై జరుగుతున్న మోసాలు, తాము పడుతున్న కష్టాలను వివరిస్తామని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు వేడుకున్నారు.

## కుషాయిగూడ పీహెచ్‌సీలో ప్రజల సందోహం ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విశేష స్పందన**

**- 384 మందికి ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు ప్రజలకు చేరువ**

**కుషాయిగూడ, మార్చి 26 వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా కుషాయిగూడలోని జమ్మిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో గురువారం ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానికులతో పాటు



పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పీహెచ్‌సీ ప్రాంగణం జనంతో కళకళలాడింది.స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ వైద్య బృందం పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్త్రీ ప్రసూతి నిపుణులు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఇతర మహిళలకు సమగ్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.ఈ శిబిరంలో గైనకాలజిస్టులుగా డాక్టర్ శివరంజని శ్వేత, డాక్టర్ ఎస్. మానస, డాక్టర్ బి. శ్వేత, డాక్టర్ సమ్రీన్, డాక్టర్ చంద్రప్రియ, డాక్టర్ లలిత



సేవలందించారు. అదేవిధంగా ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థోపెడిక్ నిపుణులు పరీక్షలు చేసి తగిన చికిత్సలు సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పెడియాట్రిషన్లు వారి పెరుగుదల, పోషకాహారం, వ్యాధి నిరోధకతపై మార్గదర్శనం చేశారు.కంటి మరియు దంత వైద్య విభాగాల్లో కూడా ప్రత్యేక సేవలు అందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆప్తాల్మాలజిస్టులు కంటి చూపును పరీక్షించి సమస్యలను గుర్తించగా, డెంటల్ వైద్యులు పళ్ల సమస్యలపై అవగాహన కల్పించి చికిత్సలు అందించారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. మొత్తం 384 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు నిపుణులైన వైద్యులు ఒకే వేదికపై అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్న సేవలను ప్రజలు మరింతగా వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేయించుకోవాలని వైద్య బృందం సూచించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.



## కార్మికుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

**కూకట్ పల్లి మార్చి 26 వెలుతురు:**

స్థానికంగా సేవలందిస్తూ అందరితో కలిసిమెలిసి ఉండే కార్మికుడు డి. దుర్యోధన బాబు జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాబుతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు ఐదేళ్లుగా కాలనీలో కార్మికుడిగా పని చేస్తూ, తన స్నేహపూర్వక స్వభావంతో అందరి మనసులు గెలుచుకున్న బాబు జన్మదినాన్ని ఇలా ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని పురంధర్ రెడ్డి పేర్కొన్నారు. బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జి. ప్రసాద్, ఎస్. శ్రీధర్, సి.కె. రెడ్డి, సాయి నాగేశ్వరరావు, తాండవ కృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొని బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పాడి పోషకులు, రైతులకు అవగాహనా సదస్సు

**- సీజనల్ వ్యాధులు, పశు పోషణపై కీలక సూచనలు చేసిన జిల్లా పశువర్ధక శాఖ అధికారి...**




**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పాడి పోషకులు, రైతుల కోసం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ ఏం. వసంత కుమారి ముఖ్య అతిథిగా హాజరై పాడి పోషకులు, రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే పశువుల వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యలు, పశువులకు సరైన పోషణ అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం, సరైన మేత అందించడం వంటి విషయాలపై కూడా రైతులకు వివరించారు. అలాగే పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేసవి కాలంలో పశువుల సంరక్షణ, సరైన మేత అందించే విధానాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారిణి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆదిత్య వర్మ, జహీరాబాద్ నియోజకవర్గంలోని పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దిగ్వాల్ గ్రామంలో వీధి దీపాల సమస్యపై గ్రామస్థుల ఆగ్రహం


**- పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని పంచాయతీ అధికారులు**

**- భద్రతపై గ్రామ ప్రజల ఆందోళన...**



**జహీరాబాద్ వెలుతురు, మార్చి 26:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో రాత్రివేళ వీధి దీపాలు పనిచేయకపోవడం గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు ఆరిపోవడం, వెలగకపోవడం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ యువకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గ్రామ సభలలో పలుమార్లు గ్రామ పంచాయతీ సెక్రటరీకి తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, భద్రత పరంగా కూడా సమస్యలు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామంలోని పాడైన వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు, వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్త దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు పంచాయతీ అధికారులను కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# అట్టహాసంగా అంకుర్ స్కూల్ అన్యువల్ డే



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని అంకుర్ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమాన్ని కింగ్స్ ప్యాలెస్ లో బుధవారం సాయంత్రం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామచంద్రం మాట్లాడుతూ అంకుర్ స్కూల్స్ పది సంవత్సరాల క్రితం ప్రారంభమై నారాయణఖేడ్ పట్టణంలో ఉన్నత విద్యా సేవలు అందిస్తూ విద్యార్థులను మంచి భవిష్యత్తును ఎన్నుకునే విధంగా తయారు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్ చేసిన డ్యాన్సులు, స్కిట్లు అల్లరించాయి.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,సాగర్ షెట్కర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, బ్రహ్మకుమారి లక్ష్మీ బెహెన్జీ, ప్రవేట్ పాఠశాలల అధ్యక్షులు ప్రకాష్, ప్రభాకర్, స్కూల్ ప్రిన్సిపల్ సుస్మిత టీచర్లు,స్టూడెంట్స్ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కోహీర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

**- లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ...**

**- ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేస్తాం...**

**- కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్...**



**జహీరాబాద్ వెలుతురు, మార్చి 26:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి పేదవానికి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, పట్టణంలో అర్హులైన ప్రతి పేదవారికి దశలవారీగా ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఒక్క పేదవాడు కూడా గూడు లేకుండా ఉండకూడదనే దృఢ నిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. శంషార్ అలీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు కోదండ రామాలయంలో రాములోరి కళ్యాణం

**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూర్(బి) గ్రామ పరిధిలోని మధునగర్ లో కొలువుదిరిన కోదండ రామాలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపేందుకు నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన కోదండ రామాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయాన్ని అందంగా అలంకరించారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా భక్తులు తరలిరానున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దైవ దర్శనం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# రావి ఆకులపై వివిధ రూపాలలో రామయ్య చిత్రాలు


# వినూత్నంగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు











**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 26 :**
నారాయణఖేడ్ పట్టణంలో శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని అశ్వత్థశీ అనగా రావి ఆకులపై రామయ్య చిత్రాలు వివిధ రూపాలలో మలిచి శ్రీరాముడు మరియు సీత, అయోధ్య రామ మందిరం, విల్లు ఎక్కు పెట్టిన శ్రీరాముడి చిత్రాలు, బాల రాముడి చిత్రం,అయోధ్య రామయ్య, పట్టాభి షేకం రాముడు, అయోధ్య రామ మందిరం ఇలా వివిధ రూపాలలో రామయ్య చిత్రాలతో వినూత్నంగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ

**గుండు శివకుమార్**

**లీఫ్ ఆర్టిస్ట్ నారాయణఖేడ్.**

# పుట్టగొడుగుల్లా బెల్ట్ షాప్ దుకాణాలు

**- వైన్స్ ల ముందు నారాయణఖేడ్ లో ట్రాఫిక్ జామ్**







**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలో వైన్ షాపులో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు రోజురోజుకూ పెరుగుతున్న ఇప్పటికే అనుమతి లేని ఈ అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు గల్లీ గల్లీలో ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు నెల నెల మామూళ్లకు అలవాటు పడి అమాయకమైన జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఎక్కడ ఉన్నారనే అనుకుంటున్నారు. నారాయణఖేడ్ పట్టణంతో పాటు, నిజాంపేట, పెద్ద శంకరంపేట వైన్ షాపుల ముందు భారీగా ట్రాఫిక్ జామ్ సమస్య తీవ్రమవుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే వారు, అత్యవసర పనుల కోసం ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో గానీ, అక్రమ బెల్ట్ షాపులపై చర్యల్లో గానీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ మత్తు నిద్రలో ఉండడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని పలువురు వాపోయారు. ఈ శాఖ అధికారులు నెలనెల మామూలు తీసుకొని గాలికి వదిలేస్తున్నారు. బెల్ట్ షాపులు వైన్ షాపుల పక్కనే బహిరంగంగా నడుస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. రాత్రి 12 గంటల తర్వాత కూడా మద్యం సులభంగా లభిస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. దీంతో యువతలో మద్యపానం పెరిగి, కొందరు ఆర్థికంగా కుంగిపోతున్నారని, ఇంటి ఆభరణాలు, పుస్తెలతాడు తాకట్టు పెట్టి మద్యం కొనుగోలు చేసే స్థితికి చేరుకున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, పెద్దలు ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కుటుంబాలపై దాని ప్రభావం పెరుగుతోందని చెబుతున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతినే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా, బెల్ట్ షాపుల వద్ద మద్యం సేవించిన వ్యక్తులు రోడ్లపై గుంపులుగా నిలబడటం వల్ల పాదచారులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అసభ్య ప్రవర్తన, గొడవలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇది మహిళలు, వృద్ధులు, పిల్లలు రాత్రి సమయంలో బయటకు రావడానికి భయపడే పరిస్థితి ఉందన్నారు ఈ నేపథ్యంలో ప్రజలు, ప్రయాణికులు, స్థానిక సంఘాలు కలిసి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించడం, వైన్ షాపుల సమీపంలో పోలీస్ బందోబస్తు పెంచడం, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం వంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కలిగించాలని నారాయణఖేడ్ ప్రజలు ఆశిస్తున్నారు.

# విద్యా కమిషన్ నివేదిక అశాస్త్రమైనది, అవివేకమైనది

**- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**

**మెదక్ వెలుతురు మార్చి 26:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో విద్యా కమిషన్ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఆకునూరి మురళి ఇచ్చినటువంటి విద్యా కమిషన్ నివేదిక అశాస్త్రీయమైనదని, అనైతికమైనది వారు అన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ సభ్యులు ఎవరిని అడిగి నివేదిక రూపొందించారని, ఎంతమంది ఉపాధ్యాయులు కలిశారని, ఎంతమంది తల్లిదండ్రులను కలిశారని వారు కమిషన్ ప్రశ్నించారు. కమిషన్ లో ఉన్నటువంటి చాలా అంశాలు అభ్యంతరకరమని, కమిషన్ ప్రతిపాదించినట్లు బడ్జెట్ లో 18% కేటాయించాలని ఇచ్చినప్పటికీ రాష్ట్ర బడ్జెట్ ఎంత శాతం కేటాయించిందో మనకు తెలుసు అని వారు అన్నారు. అంటే ప్రభుత్వమే నియమించిన విద్యా కమిషన్ మీద నమ్మకం లేనప్పుడు, ఉపాధ్యాయులకు సంబంధం లేకుండా, తల్లిదండ్రులకు సంబంధం లేకుండా, వారి సొంత భావాలను జోడించు రూపొందించడం ఎంతవరకు సమంజసమని, వెంటనే ప్రభుత్వం విద్యా కమిషన్ నివేదిక రద్దు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్ధూ,తపస్ రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, చల్లా లక్ష్మణ్, రంగా రెడ్డి,ఆర్ వి రామారావు,మన్నె వెంకట్ స్వామి, ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, మన్నె సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబా, సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు తిరునగిరి నర్సింలు, జీవశాస్త్ర మెదక్ జిల్లా ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, తపస్ పూర్వ అధ్యక్షులు రాగి రాములు, దత్తాత్రేయ కులకర్ణి,తపస్ జిల్లా, మండల బాధ్యులు మంగ నర్సిములు, సుమతి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, గుజ్జరి రవి, మల్లేష్, ప్రసాద్ రెడ్డి, శ్రీధర్, నాగి రెడ్డి,ప్రసాద్, బండి వెంకటేష్, దుర్గ ప్రసాద్, సత్యనారాయణ,ప్రభాకర్, పోచయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ మూర్తి, సంతోస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి హాసలిమత జాతర ఉత్సవాలు

**- ఆలయ అధ్యక్షుడు వాసు నాయక్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:**






సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిది కోహీర్ మండలంలోని సెడియా గుట్ట తండా, గొట్టిగర్ పల్లి చౌరస్తా వద్ద గల శ్రీశ్రీశ్రీ హాసలి మాత జాతర ఉత్సవాలు రేపటి నుంచి అట్టహాసంగా ప్రారంభమై రెండు రోజులపాటు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు భానోత్ వాసు నాయక్ గురువారం నాడు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం నాడు ఉదయం 10-15 నిమిషాలకు ధ్వజారోహణ కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ప్రారంభమై రాత్రి 8 గంటలకు ఆలయ ఆవరణలో బంజారా భజన కార్యక్రమం నిర్వహిస్తామని, రెండవ రోజు అయిన ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ హాసలి మాత కు పెద్దయెత్తున పూజ కార్యక్రమం చేపడతామని, కావున రెండు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరుతూ భక్తుల కోసం రెండు రోజుల పాటు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందగలరని జాతర కమిటీ నిర్వాహక అధ్యక్షుడు భానోత్ వాసు నాయక్ కోరారు.

# కడియం , సంజయ్‌లపై విచారణ

**- విచారణ ఏప్రిల్ 16కు వాయిదా**



**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):**
పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# టీపీసీసీ చీఫ్ నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం

*రాజకీయాల్లో ఎదుగుదల అనేది ఒక్కసారిగా సంభవించే ప్రక్రియ కాదు. అది కాలం పరీక్షను తట్టుకుని నిలబడే ఓ దీర్ఘ యాత్ర. ప్రజలతో మమేకమవుతూ, సమస్యలను అర్థం చేసుకుంటూ, నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగిన నాయకత్వమే చరిత్రలో నిలుస్తుంది. ఈ కోణంలో పరిశీలిస్తే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం ఒక అధ్యయన అంశంగా నిలుస్తుంది. 1986 మార్చి 20న ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం నాలుగు దశాబ్దాలు పూర్తిచేసుకుని రాష్ట్ర స్థాయి నాయకత్వంగా వికసించడం ఒక సాధారణ పరిణామం కాదు క్రమశిక్షణ, కృషి, నిబద్ధతల సమ్మేళనం.*



నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం రహత్‌నగర్ అనే సాధారణ గ్రామం నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్, చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. గిరిరాజ్ కళాశాలలో చదువుతున్న రోజులలోనే విద్యార్థి సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశలోనే సామాజిక చైతన్యం పెంపొందించుకోవడం ఆయన రాజకీయ జీవితం కోసం బలమైన పునాది అయింది. ఎన్ఎస్‌యూఐ వేదికగా విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ యువ నాయకుడిగా ఎదిగిన ఆయన, నిరుద్యోగం, విద్యా సదుపాయాల కొరత వంటి అంశాలను బలంగా ప్రస్తావించారు.

విద్యార్థి రాజకీయాల నుంచి ప్రధాన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా ఆయన అదే పోరాట స్ఫూర్తిని కొనసాగించారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై రాజీ పడకపోవడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పాత్ర ఆయన రాజకీయ చైతన్యానికి నిదర్శనం. ఉద్యమాల నుంచి వచ్చిన నాయకత్వం ప్రజల మనస్సుల్లో విశ్వాసాన్ని కలిగిస్తుందనే విషయం ఆయన ప్రయాణం మరోసారి నిరూపించింది.

రాష్ట్ర విభజన అనంతరం కూడా ఆయన రాజకీయ చురుకుదనం తగ్గలేదు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు తెలియజేస్తూ, పార్టీ కార్యకర్తలతో కలిసి పోరాటాలు కొనసాగించారు. ఈ క్రమంలో ఆయన పార్టీ పట్ల నిబద్ధత, నాయకత్వంపై విశ్వాసం స్పష్టమవుతుంది. రాజకీయాల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన పాత్రను మార్చుకుంటూ, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.

ఎన్నికల రాజకీయాల్లో ఆయనకు ఎదురైన పరాజయాలు ఆయనను వెనక్కి నెట్టలేదు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అర్థం చేసుకుని, ఓటమిని ఓ పాఠంగా స్వీకరించడం ఆయన నాయకత్వ పరిపక్వతను సూచిస్తుంది. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యనే కొనసాగడం ద్వారా ఆయన తన విశ్వసనీయతను మరింత పెంచుకున్నారు. ముఖ్యంగా పార్టీ ప్రయోజనాల కోసం వ్యక్తిగత అవకాశాలను త్యాగం చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనం.

సంస్థాగతంగా కూడా మహేష్ కుమార్ గౌడ్ పాత్ర విశేషంగా చెప్పుకోవాలి. పీసీసీ కార్యదర్శి, అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పలు హోదాల్లో పనిచేస్తూ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేశారు. చివరకు టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఆయన కృషికి వచ్చిన సహజ ఫలితం. బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా ఆయన ఎదుగుదల, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.

క్రీడల పట్ల ఆయనకున్న ఆసక్తి కూడా ఆయన వ్యక్తిత్వాన్ని సమతుల్యంగా తీర్చిదిద్దింది. కరాటేలో 7వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించడం ఆయన క్రమశిక్షణకు నిదర్శనం. తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడిగా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టారు. క్రీడల ద్వారా వచ్చిన నియంత్రణ, ధైర్యం, సహనం వంటి లక్షణాలు ఆయన రాజకీయ జీవితంలో స్పష్టంగా కనిపిస్తాయి.

అభివృద్ధి అంశంలో కూడా ఆయన చూపించిన చొరవ గమనించదగ్గది. స్వగ్రామ అభివృద్ధికి భూమిని విరాళంగా ఇవ్వడం, విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం, ప్రాంతీయ మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడడం వంటి చర్యలు ఆయన ప్రజా సేవా దృక్పథాన్ని తెలియజేస్తాయి. ముఖ్యంగా ఆలయాలను కలుపుతూ టెంపుల్ కారిడార్ నిర్మాణానికి కృషి చేయడం ప్రాంతీయ పర్యాటక అభివృద్ధికి తోడ్పడే అంశంగా చూడవచ్చు.

నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం పెరిగినప్పటికీ, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వానికి విలువ తగ్గలేదు. మహేష్ కుమార్ గౌడ్ ప్రయాణం ఈ వాస్తవాన్ని గుర్తు చేస్తుంది. కష్టపడి పనిచేసే కార్యకర్త కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆయన నిరూపించారు. ఇది నేటి యువతకు ఒక ప్రేరణాత్మక సందేశం.

మొత్తంగా చూస్తే, మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం వ్యక్తిగత విజయగాథ కంటే ఎక్కువ. అది ప్రజాస్వామ్యంలో అవకాశాల సమానత్వానికి ప్రతీక. క్రమశిక్షణ, అంకితభావం, ప్రజల పట్ల బాధ్యత ఈ విలువలు కలిసొస్తేనే నిజమైన నాయకత్వం రూపుదిద్దుకుంటుందనే సందేశాన్ని ఆయన ప్రయాణం స్పష్టంగా తెలియజేస్తోంది. నాలుగు దశాబ్దాల ఈ ప్రయాణం, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచే రాజకీయ పాఠంగా నిలుస్తుంది.




**కొప్పుల ప్రవీణ్**
**టీపీసీసీ జనరల్ సెక్రటరీ**

# మార్కాపురం ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

- ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందన్న డిప్యూటీ సీఎం పవన్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**అమరావతి,మార్చి26( వెలుతురు):**

మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు



మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు. సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు. టిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను అదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా పరిశీలించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని.. అందుకోసం వారు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వైద్య నిపుణులను పంపించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా కల్పించాలని ఉన్నతాధికారులకు మంత్రి సత్య కుమార్ సూచించారు. రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని టీజీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. మరికొద్దిసేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదమని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. క్షతగాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బీజేపీ నేతలను ఆదేశించామన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారని.. వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# బస్సుప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- ప్రమాదంపై అధికారులతో ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఆదేశం

**అమరావతి,మార్చి26( వెలుతురు):**

ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక



సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై డ్రైవర్‌ను విచారించగా.. తన వాహనం స్టీరింగ్ స్టక్ అయ్యిందని చెప్పాడని.. దీనిపై నిజానిజాలను అధికారులు పరిశీలిస్తున్నారని సీఎంకు తెలియజేశారు. బస్సు పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆసుపత్రికి తరలించే ఆలోచనలో ఉన్నామని సీఎంకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు



**మార్కాపురం,మార్చి26( వెలుతురు):**

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్టక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం: చింతా డిమాండ్

**కర్నూలు,మార్చి26( వెలుతురు):**



రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరగడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ ప్రభుత్వాన్ని కోరారు. మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం తెలిసిందే. కర్నూలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ యుద్ధం జరిగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అక్కడికి వెళ్లి యుద్ధాన్ని ఆపివేశారని, ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ యుద్ధం అపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. అమరావతిలో రూ.వేల కోట్లు ఖర్చు చేయడం సరికాదన్నారు.

# మార్కాపురం బస్సు ప్రమాదం దారుణం

- బాధ్యుతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి




**మార్కాపురం,మార్చి26( వెలుతురు):**

ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని... మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలు చేశారు.

# మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన
- మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం




**న్యూఢిల్లీ,మార్చి26( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# తెరపైకి మరో రామాయణ కావ్యం

## వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





# వివేక్ అగ్నిహోత్రి మూవీ...

# ఆపరేషన్ సిందూర్

'ది కాశ్మీరీ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ-సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో, సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు






# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

## ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

# దురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు

## దర్శకుడు ఆదిత్య ధర్ హెచ్చరిక





దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారుస్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్కీరత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది. తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఏడు రోజుల్లో రూ.1000కోట్ల క్లబ్‌లో చేరినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటివరకూ రూ.1,006 కోట్లు తన ఖాతాలో వేసుకుంది.






# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

## డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు

'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# రణ్‌వీర్ తదుపరి చిత్రంపై ఆసక్తి

'ధురంధర్ 2' బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ స్పై థ్రిల్లర్.. టూ థౌజండ్ క్రోర్ దిశగా దూసుకెళుతోంది. ఈ మూవీ గ్రాండ్ సక్సెస్ తర్వాత రణవీర్ సింగ్ తదుపరి ఏ మూవీ చేయబోతున్నాడన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ధురంధర్ ఊహించని హిట్ తర్వాత పర్హాన్ అక్తర్‌కు హ్యాండిచ్చాడు గల్లీబాయ్. 'డాన్ 3' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు సౌత్ దర్శకులు ప్రశాంత్ వర్మ, బాసిల్ జోసెఫ్‌తో కొంత కాలం ట్రావెల్ చేసి.. వాళ్ల టైం, ఎనర్జీని వేస్ట్ చేయించి తర్వాత గుడ్ బై చెప్పిన ఎక్స్‌పీరియన్స్ ఈ హీరోది. బోయపాటి శీను, ఎస్ శంకర్ కూడా రణవీర్ సింగ్‌ను సెట్ చేసేందుకు ట్రై చేస్తున్నారట. కానీ రణవీర్ మాత్రం ఓ బాలీవుడ్ దర్శకుడికి కమిటయ్యాడని తెలుస్తోంది. రణవీర్ నెక్ట్స్ జాంబిస్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. స్కామ్ 1992 అసిస్టెంట్ డైరెక్టర్, లూటేరే సిరీస్ తెరకెక్కించిన జై మెహతా ఈ సినిమాను దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రళయ్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. లోకతో పాపులారిటీ సంపాదించుకున్న కళ్యాణి ప్రియదర్శన్.. రణవీర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతోందట. జులై లేదా ఆగస్టు నుంచి ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని బీటౌన్ టాక్.



# భద్రాద్రి తరహాలో కరీంనగర్ మహాశక్తి ఆలయంలో...
# అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు

- అత్యంత సుందరంగా ఆలయం ముస్తాబు
- భద్రాద్రి తరువాత ఆ స్థాయిలో ఏర్పాట్లుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం
- ఒకేసారి 25 వేల మందికి అన్న ప్రసాదాలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, కూలర్ల ఏర్పాటు
- భక్తులు వీక్షించేందుకు ఎల్ ఈడీ స్క్రీన్లను ఏర్పాటు
- మజ్జిగను అందుబాటులో ఉంచిన ఆలయ నిర్వాహకులు
- ఉదయం 9 గంటల నుండి శ్రీరామ నవమి వేడుకలు
- నవమి వేడుకల్లో పాల్గొననున్న బండి సంజయ్ దంపతులు
- సీతారామచంద్రుడి పెళ్ళికి పెద్ద ఎత్తున తరలిరావాలని కేంద్ర మంత్రి పిలుపు



కరీంనగర్ శ్రీ మహా శక్తి దేవాలయం నేడు జరగబోయే శ్రీ రామ నవమి వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర హోమ్ శాఖ

**కరీంనగర్ వెలుతురు మార్చి 26:** తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు పేరు వినగానే ఠక్కున భద్రాచలం గుర్తుకొస్తుంది. అత్యంత అంగరంగ వైభవంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి దంపతుల పెళ్లి వేడుకలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆ పెళ్లి వేడుకలను స్వయంగా వీక్షించేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా భద్రాద్రి వెళతారు. ఇప్పుడు భద్రాద్రి తరువాత ఆ తరహాలో సీతారామచంద్రస్వామి వేడుకలు జరిపేందుకు కరీంనగర్ వేదికగా మారింది. సాధారణ ప్రజలు నిర్వహించే పెళ్లి వేడుకల తరహాలోనే కరీంనగర్ లో రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ ఆశీస్సులతో ముగ్గురమ్మలు కొలువైన శ్రీ మహాశక్తి ఆలయాన్ని రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకల కోసం అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.



**చలువ పందిళ్లు, తప్పట్లు, తాళాలు, తలంబ్రాలు రడీ**

పెళ్లంటే పందిళ్లు, తప్పట్లు, తాళాలు, తలంబ్రాలు అనే నానుడిని నిజం చేస్తూ అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఇక తప్పట్లు, తాళాలు సరేసరి. ఒకేసారి 25 వేల మంది భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్లను అమర్చారు. సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ వేద పండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేయనున్నారు. ఉదయం 9 గంటలకు సీతారామచంద్రుడి పెళ్లి వేడుకలు ప్రారంభం కానున్నాయి. వేడుకలు నిర్వహించే అర్చకులు సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా ఒక్కో ఘట్టాన్ని వివరించనున్నారు. మధ్య మధ్యలో స్వామి వారికి గాన సేవ చేస్తారు.



**విశాలమైన పెళ్లి పందిరి...తీరొక్క పూలతో అలంకరణ**

రామయ్య–సీతమ్మ పెళ్లి వేడుకల కోసం శ్రీ మహాశక్తి ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలతో ముస్తాబు చేస్తున్నారు. తీరొక్క పూలతో దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు. విద్యుత్ కాంతులతో ధగధగలాడేలా ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. విశాలమైన పెళ్లి పందిరిని ఏర్పాటు చేసి పూలతో అలంకరిస్తున్నారు.

**కూలర్లు, మజ్జిగ, మంచినీళ్లు సిద్ధం..**

ఎండాకాలం కావడంతో నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు, చిన్నారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కూలర్లను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ప్రతి ఒక్క భక్తుడి దాహార్తిని తీర్చేందుకు మంచి నీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు.

**25 వేల మందికి సరిపడా ఘుమఘుమలాడే వంటకాలు రడీ**

శ్రీ మహాశక్తి ఆలయంలో సీతమ్మ–రామయ్య పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులకు భోజన, ప్రసాదాలు సైతం అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 25 వేల మంది భక్తులు నవమి వేడుకలకు హాజరవుతారని అంచనా వేస్తున్న ఆలయ నిర్వాహకులు అందరికీ సరిపడా భోజనాలు, ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. పెళ్లి సమయంలో ఏ విధంగా భోజనాలను సిద్ధం చేస్తారో... అదే తరహాలో మూడు రకాల కూరలు, సాంబార్, పెరుగు, స్వీట్, పులిహోర సహా ప్రత్యేక వంటకాలను వడ్డించేందుకు సిద్ధమయ్యారు. భక్తులకు భోజన సమయంలో క్యూ కట్టే పనిలేకుండా 5 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేసి ఈరోజు రాత్రి నుండే వంటలు ప్రారంభించనున్నారు.

సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు తరలిరండి

కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. శ్రీరామ నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ ఇబ్బందుల్లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులందరికీ వేదపండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

**- ప్రజలు ఆందోళనకు గురి కావద్దు**

**- పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**



**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):** రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

**- ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు**

**న్యూఢిల్లీ, మార్చి26(వెలుతురు):** వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా–టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది .రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా–టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com